# 12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసి వేయడం ఈ నిర్ణయం ఎంతోమంది విద్యార్థులను గురుకుల ఇంటర్మీడియట్ విద్యకు దూరం చేయడం ఈ విధానం మంచిది కాదని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిళ్ళ అఖిల్ మాల మహానాడు న్యాయవాదుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్ ప్రకటనలో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో జూనియర్ కళాశాల మూసివేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని అన్నారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు.దీని వలన ప్రైవేట్ కాలేజీలకు విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లేరనే సాకు అసంబద్ధమైనది అన్నారు. బహిరంగ విచారణ కు సిద్ధమా అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ విద్యార్థులు పొందలేకపోతున్నారని అన్నారు. గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# ది సూర్యాపేట ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** ది సూర్యాపేట ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటి సభ్యులు అసోసియేషన్ అభివృద్ధి కి కృషి చేయాలని, అందరూ ఐకమత్యంతో పనిచేయాలని సుధాబ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రం లోని కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ బిల్డింగ్ నందు నిర్వహించిన అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా మాదా శాంతయ్య, గౌరవ సలహాదారులుగా చీదేటి సత్తిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కోదాటి వెంకటరాములు, సీతా సూరి, ఉపాధ్యక్షులుగా పల్లాపుల్లారెడ్డి, అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి తాడూరి శేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా కారింగుల శేఖర్ గౌడ్, రాం సింగ్, కోశాధికారి బహురోజు నాగేశ్వరా చారి, కార్యనిర్వాహక కార్యదర్శులు మారోజు వెంకటరమణ చారి, యండి కలీమ్, మామిడి రాము,ప్రచార కార్యదర్శులుగా మారోతు శరత్ చంద్ర, యరకల శ్రీనివాస్ గౌడ్,బాణోతు రాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు ధర్మారావు, వుప్పలగోపయ్య, వుప్పల సూర్యనారాయణ, గుండా శ్రవణ్ కుమార్, నల్లపాటి శ్రీధర్, బెల్లంకొండ పుల్లయ్య, మారోజు యాదయ్యలు పాల్గొన్నారు. నూతన కమిటీ ని అసోసియేషన్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలి:పెద్దిరెడ్డి గణేష్



**సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి:-** సూర్యాపేట ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఓనర్స్ సంఘ సభ్యులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరణ ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవనంలో ది సూర్యాపేట ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఇంజనీరింగ్ వర్క్స్ అంటేనే ఎంతో కష్టంతో కూడుకున్న పని ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేసే లేబర్ కార్డులను తీసుకోవాలని ఆ దిశగా కార్మికులను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీ తో ప్రమాణస్వీకారం చేయించారు. గౌరవ సలహాదారులుగా చీదేటి సత్తిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కోదాటి వెంకట రాములు, సీత సూరి, అధ్యక్షుడిగా మధా శాంతయ్య, ఉపాధ్యక్షులు పల్ల పుల్లారెడ్డి, సిహెచ్ అనిల్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి తాడూరి శేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శిలు కారంగులశేఖర్ గౌడ్, శ్రీరామ్ సింగ్ ,కోశాధికారిగా బహు రోజు నాగేశ్వరా చారి, కార్యనిర్వాహన కార్యదర్శులు మారోజు వెంకట రమణాచారి ఎండి కలీం, మామిడి రాము ప్రచార కార్యదర్శిలు మారోజు శరత్ చంద్ర, ఎరకల శ్రీనివాస్ గౌడ్, బానోతు రాజు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు రామడుగు ధర్మారావు, పుప్పాల గోపయ్య , పుప్పాల సత్యనారాయణ గుండా శ్రవణ్ కుమార్, నల్లపాటి శ్రీధర్, బెల్లంకొండ పుల్లయ్య ,మారోజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మతులు చేపట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

**నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు**

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 25** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం ఇంద్రియాల , రేవనపల్లి రహదారిని మరమ్మత్తుల పనులు చేపట్టాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండి కృష్ణ మాట్లాడుతూ ఇంద్రియాల నుండి రేవనపల్లి వైపు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయం మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ రహదారి వల్ల తరచు ప్రయాణికులు ప్రమాదాలకు గురి కావడంతో పాటు భారీ వాహనాలు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇబ్బందులను తొలగించడానికి అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి ,నాయకులు నోముల మాధవరెడ్డి, మొగిలి పాక సంతోష్, పెద్దిరెడ్డి యాదగిరి, జంగయ్య, ఎర్ర చిన్న శంకరయ్య ,చింతల రామకృష్ణ ,ఎర్ర విక్రం, మొగిలిపాక శ్రీనివాస్, కుమ్మరి బుచ్చిబాబు, బోయిన కనకయ్య, పెద్దిరెడ్డి చంద్రయ్య, మల్లపల్లి భవన్ ప్రకాష్ ,పెద్ద రెడ్డి పవన్, గరిసె మురళి, తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వ ఆటవిక చర్యకు

# నిదర్శనం ఆపరేషన్ కగార్

**సూర్యపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** ఆపరేషన్ కగార్ పేరిట జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి.కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్లి దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలకు, ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ఆదివాసి ప్రజలకు అండగా ఉంటూ, అటవీ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారుల హస్తగతం కాకుండా రక్షిస్తున్న మావోయిస్టులను అంతమొందిచటం మోడీ ప్రభుత్వ ఆటవిక, అప్రజాస్వామిక, దుర్మార్గ పూరిత చర్యలకు నిదర్శనమని పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని డిమాండ్ చేస్తూ నల్ల జెండాలు, ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.లిఈ సందర్భంగా కాంపాటీ పృథ్వీ,అనిల్ సాయిబోలా లు మాట్లాడుతూలి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులపై కొనసాగిస్తున్న బూటకపు ఎన్కౌంటర్లపై, ఆదివాసీలపై జరుపుతున్న సామూహిక హత్యకాండ పై వెంటనే సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి, ఆపరేషన్ కగార్ లో పాల్గొన్న పోలీసులపై,కేంద్ర మంత్రిమండలి సభ్యులందరి పై హత్య కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో చట్టాన్ని ,న్యాయన్ని, రాజ్యాంగాన్ని గౌరవించడంలో , పౌరుల ప్రాణాలు, ఆదివాసీల హక్కులు రక్షించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆక్షేపించారు.పాకిస్తాన్ తో శాంతి చర్చలకు సిద్ధమైన మోడీ ప్రభుత్వానికి దేశ పౌరులైన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా అంతమొందించే చర్యలకు పూనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.?మోడీ ప్రభుత్వం మావోయిస్టుల పట్ల అనుసరిస్తున్న నరహంతక చర్యలను, ఆదివాసీలపై సాగిస్తున్న హత్యాకాండను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు, నరేందర్,ఎర్ర అఖిల్ కుమార్,కర్కగణేష్,సహాయ కార్యదర్శులు సురేష్, వి.వెంకటేష్, ఎస్.రాకేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్,అంగడి కుమార్, చైతన్య, మధు, సీతారాం, హరీష్, నరేందర్, లక్ష్మణ్, రాందాస్, నరేష్, అశూర్ తదితరులు పాల్గొన్నారు.






# రాజ్యాంగాన్ని లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్**

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** భారత రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామన్ని కాపాడుకుందాం అని అందించిన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ అందని ద్రాక్షగా పాలకులు చేస్తున్నారని లిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారులి. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో సూర్యాపేట పట్టణ కమిటీ నాలుగో మహాసభ బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, దళితులు, బహుజనులు నేటికి రాజ్యంగా హక్కులు అందటం లేదని ఆవేదన వెలవచ్చారు. స్వేచ్ఛగా భావాలను వెలిబుచ్చితే అర్బన్ నక్సలైట్లు, దేశ ద్రోహి అంటున్నారని, ప్రభుత్వం దేశ ప్రజలతో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయి తీవ్ర అలజడలు, పోరాటాలు నెలకొంటున్నయని అన్నారు. పహాల్గం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమాయక పౌరులు ఉసురు తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టి పెట్టడాన్ని సిపిఐ హర్షిస్తుందని కానీ భారత్ అంతరంగా విషయాలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోకం చేసుకోవడానికి తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు.జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహిస్తున్నామని ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ లో పార్టీ రాష్ట్ర మహాసభలు అలాగే పంజాబ్ రాజధాని చండీగర్లో జాతీయ మహాసభలు జరుగుతాయి అని తెలిపారు.రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్ (%ఖయా%)మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కనపెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. లిఅనంతరం పట్టణ నూతన కమిటీని ప్రకటించారు 22 మంది కౌన్సిల్ సభ్యులు, 14 మంది కార్యవర్గ సభ్యుల్ని ప్రకటించారు రెండోసారి పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారులి. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, దొరపల్లి శంకర్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, గూగులోతు రాజారాం, రేగటి లింగయ్య, ఖమ్మం పాటి అంతయ్య, నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, దీకొండ శీను, బూర సైదులు ఎండి పాషా, ఎడెల్లి శ్రీకాంత్, %చీ ఏ% సైదులు, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, పెన్డ్రా నవీన్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జడ్పీహెచ్ఎస్ యండ్లపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**30 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995- 96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.మూడు దశాబ్దల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, మానవత విలువలు, పెద్దల యందు గౌరవం వంటి విషయాలను నేర్పాలని అన్నారు.విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సురేందర్, వెంకటేశ్వర్లు, సులోచన, విద్యార్థులు వి.వెంకటేశ్వర్లు, సంగు ఎల్లయ్య, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, సిహెచ్. కృష్ణ, పోరెండ్ల పద్మ, గౌసియా, కళ్యాణి, సంగూ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం - పలువురికి గాయాలు

**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం - నస్తూరుపల్లి మధ్య కాటారం పల్లె ప్రకృతి వనం సమీపాన జాతీయ రహదారి పై ఆదివారం రోజు మధ్యాహ్నం ఘోర రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది.హైదరాబాద్ నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వస్తున్న టొయోట బొలెరో కార్,కాళేశ్వరం నుండి పుష్కరాలకు వెళ్లి వస్తున్న సూర్యాపేట (నేరేడుచేర్ల)కు చెందిన కీయో కార్ లు ఎదురు ఎదురుగా డీ కొనడంతో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులకు గాయాలు కావడంతో స్థానికులు,కాటారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి కి తరలించారు.డ్రైవర్ వాహనం లో చిక్కుకోగా జిసిబి సహాయంతో అతన్ని బయటకు తీసి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా కాటారం పోలీసులు జిసిపి సహాయంతో రెండు కార్ లను రోడ్ పై నుండి ప్రక్కకు జరిపించారు. కియో కార్ లో ప్రయాణిస్తున్న భక్తులకు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు.కార్ లోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కార్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు బ్రతికి బయటపడ్డారు.కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# శర వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**జనగామ నవభూమి ప్రతినిధి మే 25** కూడు గూడు బట్టతో కలపి ఒక మనిషి కనీస అవసరాలని అవి కొందరికే దక్కు తున్నాయని మరికొందరు పేదరికంలో మగ్గుతున్నటువంటి నిరుపేదలకు అండగా నిలబడి వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొనియాడారు.అందులో భాగంగా జిల్లాలోని12 మండ లాల్లోని ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి716 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారని కలెక్టర్ తెలిపారు వారిలో 450 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, స్లాబ్ స్థాయి వరకు పూర్తైన182 మంది లబ్ధిదారులకు ఒక లక్ష చొప్పున నగదు జమ కాగా ఇటీవల రూఫ్ లెవల్ నిర్మాణం పూర్తి చేసిన 15 మంది లబ్ధిదారులకు ఒక లక్ష చొప్పున నగదు జమయ్యాయన్నారు.రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని కలెక్టర్ తెలిపారు.ఈపథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అందుకనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈపథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్ స్థాయివరకు నిర్మాణం పూర్తయితే ఒక లక్ష రూపాయలు రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత మరొక లక్ష రూపాయలు స్లాబ్ పూర్తయ్యాక రెండు లక్షలు మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్షతో కలిపి ఇలా మొత్తం అయిదు లక్షల రూపాయలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు.ఈమేరకు మొదటి విడతలో ప్రభుత్వం బేస్మెంట్ వరకు పూర్తైన లబ్ధిదారులకు ఒక లక్ష చొప్పున నగదు వారి ఖాతాల్లో జమ చేసిందని, అలాగే ఇప్పుడు రెండో విడతలో భాగంగా గోడల స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకి నగదు వారి ఖాతాల్లో జమయ్యాయని, మిగిలిన వారికి కూడా నేటి వరకు జమ అవుతాయని వెల్లడించారు.జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల వివరాలిలా ఉన్నాయని తెలిపారు.చాలా ఆనందంగా ఉందని,తనకు పూరిగుడిసె ఉందని ప్రజాపాలనలోభాగంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసిందని లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు చి%శీ%తకుంట్ల.సరిత తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బేస్మెంట్ పూర్తి కాగా ఒక లక్ష ఖాతాలోకి వచ్చాయని రెండో విడత కింద స్లాబ్ నిర్మాణానికి మరొక లక్ష ఖాతాలో జమైందని తెలిపారు.ముఖ్యమంత్రిసారుకు ప్రత్యేక ధన్యవాదాలని ఇదే మండలం ఇదే గ్రామానికి చెందిన బాధితురాలు సింగారం రేణుక తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,సొంత ఇల్లు లేక పెంకుటింట్లో ఉండేవాళ్ళమని, ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఇళ్లు మంజురయిందన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఒక లక్ష నగదు ఖాతాలో జ కాగా, గోడలు దర్వాజాలు కిటికీలు, వెంటి లేటర్ల నిర్మాణానికి రెండో విడతగా మరో లక్ష నగదు ఖాతాలో పడ్డాయనితెలిపారు.మధ్య వర్తుల ప్రమేయం లేకుండానే అర్హులకు ఇళ్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామని జనగామ మండలం యెర్రకుంట తండాకు చెందిన బాధితుడు మాలోతు.మోహన్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాది గూన పెంకుల ఇల్లని వర్షాకాలంలో ఎంతో ఇబ్బంది పడేవాళ్లమని అటువంటి మాపాలిట వరంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసిందని తెలిపారు. బేస్మెంట్ నిర్మాణంలో ఒకలక్ష నగదు ఖాతాలోకి వచ్చిందని. గోడల స్థాయిలో మరో లక్ష నగదు ఖాతాలో జమ కాగా అధికారులు వచ్చి ఇంటి చిత్రాన్ని తీసుకున్నారన్నారు. ఇప్పుడు స్లాబ్ కోసం చెక్కలు రాబోతున్నాయని, మాకు ఇళ్లు మంజూరు ఇచ్చినందుకురాష్ట్రప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామన్నారు.మాకు ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటామని లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు పోచంపల్లి శోభ తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,మాకు ఇల్లు లేదని అద్దెకు ఉండేవాళ్ళమని.భర్త మరణించాడని తెలిపారు..ఇద్దరు ఆడపిల్లలతో కలిసి సొంత ఇల్లు ఉంటే బాగుండని అనుకునే వాళ్లమని. సీఎం సారు, పొంగులేటి సారు పుణ్యమని ఇల్లు వచ్చిందన్నారు. ప్రభుత్వం జమ చేసిన మొదటి విడత ఒక లక్షతో బేస్మెంట్ నిర్మాణం పూర్తి కాగా గోడలు కట్టి ఇంటిపైకి కట్టుకున్నందుకు రెండో దశలో మరో లక్ష నగదు ఖాతాలో జమయిందని అన్నారు.మాటల్లో చెప్పలేనంతసంతోషంగా ఉందని ఇప్పుడు మాకు కూడా సొంత ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటామన్నారు మంత్రి పొంగులేటికి ప్రత్యేక కృతజ్ఞతలని ఇదే మండలం,ఇదే గ్రామానికి చెందిన బాధితురాలు పొంగులేటి. హేమలత తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,మాకు సొంతిల్లు లేక పూరి గుడిసెలో ఉండేవాళ్ళమని. ఇందిరమ్మ ఇళ్ల పథకంలోభాగంగా ఇల్లు మంజూరైందన్నారు బేస్మెంట్ నిర్మాణంలోఒకలక్ష నగదుఖాతాలో పడిందని,గోడల నిర్మాణానికి రెండోదశ కింద మరో లక్ష నగదు ఖాతాలో వచ్చిందన్నారు. నాసొంతింటి కలసాకారం చేసిన మంత్రి పొంగులేటికి ప్రత్యేక కృతజ్ఞతలనితెలిపారు.










## ఆరోగ్యకర జీవనానికి కాళోజీ వాకర్స్ అడుగులు - యోగా శిక్షణ విజయవంతం



మహబూబాబాద్ టౌన్ మే 25, నవభూమి ప్రతినిధి: కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జి వి ఎన్ చారి శిక్షణలో మే 11, 2025 నుండి 15 రోజులపాటు నిర్వహించిన ఉచిత యోగ శిక్షణ తరగతులు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ శిక్షణలో పాల్గొన్న వాకర్స్ సభ్యులు యోగ గురువు డాక్టర్ జి వి ఎన్ చారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ జి వి ఎన్ చారి ఎలాంటి పారితోషకం లేకుండా స్వచ్ఛందంగా 15 రోజులపాటు వివిధ యోగాసనాలను నేర్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ చారి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతిరోజూ యోగాసనాలు చేయాలని, శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దీన్నే ప్రకృతి జీవన విధానం అని ఆయన అన్నారు. అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గురువు గారు నేర్పించిన యోగాసనాలను ప్రతిరోజూ పాటించి, వాటిని జీవన విధానంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పగడయ్య, దేవేందర్ రెడ్డి, తోలం వెంకటేశ్వర్లు, నేతుల వెంకన్న, జిలకర శ్రీహరి, సజ్జనం వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, వోలం విద్యాసాగర్, సామ సత్యం, వేముల రవీందర్, బద్రు, శ్రీధర్, గోనే శ్యామ్ రావు, మేడ వెంకటేశ్వర్లు, గాయకులు మా ఊరు మల్లేష్, తోడేటి వెంకన్న, దేవ్ సింగ్, రాంబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించే దిశగా ఒక ముందడుగుగా నిలిచింది.

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం కాళేశ్వరం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కుటుంబ సభ్యులతో కలిసి హెలికాప్టర్ లో కాళేశ్వరం చేరుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా అధికారులు గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు.త్రివేణి సంగమం వద్ద గవర్నర్ దంపతులు పుష్కర స్నానం ఆచరించి,అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.గవర్నర్ దంపతులకు ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

**బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్**



**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**దేవరాంపల్లి, రేగులగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవి కుమార్,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి , పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో యాసంగి వడ్ల పంటను కొనుగోలు కేంద్రాలలో పోసి మ్యాచరు వచ్చి,ఆరిన కూడా సుమారుగా నెల రోజులు గడుస్తున్నప్పటికి లారీ ల సమస్య వల్ల,కాంటాలు పెట్టక పోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దనే రైతు ఆరుగాలం కష్ట పడి పండించినటువంటి వడ్ల పంట కొనుగోలు కేంద్రాల్లో ఉండడంతో రెండు,మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం అంతా కూడా వర్షానికి నాని మొల కెత్తడం జరిగిందని,తడిచినటువంటి వడ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి త్వరిత గతిన రైతుల యొక్క సమస్య పరిష్కరించాలని,తక్షణమే కొను గోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకులు ఏట సంపత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థల దాత వర్ధంతి వేడుకలు



**మంగపేట, మే 25(నవభూమి ):**మంగపేట మండలం కమలాపురం లోని ప్రభుత్వ పాఠశాలకు స్థలం బిల్డింగ్ దాత కమలాపురం గ్రామావాస్తవ్యుడు చింత నర్సయ్య వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పలపెల్లి రమేష్ మాట్లాడుతూ అయన వర్ధంతి రోజు పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఈ స్కూలు ఎంతో మందిని ఎన్నో విధాలుగా వారి ఉన్నతికి ఎదగడానికి ఉపయోగపడ్డది అని అయన అన్నారు. కానీ నేటి వరకు స్కూల్ యొక్క ఆటస్థలం సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నారు అని రమేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అట స్థలం చదునుకోసం పూర్వ విద్యార్థులు పూ అందరు కలిసి సహకరించాలని అయన కోరారు. దీనికి పూర్వ విద్యార్థులు సానుకూలంగా స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్, సోషల్ వర్కర్ ఇప్పలపల్లి రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామగోవిందం, లక్ష్మి నర్సయ్య, పి ఈ టి సార్, హుణ్యా, చింతా నరసయ్య వారసులు, సంపూర్ణ సంబశివారావు, పోలసాని శ్రీనివాస్ రెడ్డి, బూర లక్ష్మి నారాయణ, కుమారస్వామి, ఖుర్బన్ అలీ, చింతా సాంబయ్య పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా గ్రామ పాలనా అధికారుల రాత పరీక్ష

**97మంది అభ్యర్థులకు 86 మంది హాజరు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిది మే 25** గ్రామ పాలనా అధికారుల రాతపరీక్ష 2025 సజావుగా జరిగిందని జిల్లాలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో97 అభ్యర్థులకు86 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 11మంది అభ్యర్థులు ఈపరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు ఈసందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లపై ఆరా తీశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పూర్వవీఆర్వోలు,వీఆర్ఏలు ఈగ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను రాశారన్నారు.

## కాళేశ్వరం పుష్కరాలలో
# కొనసాగుతున్న భక్తుల రద్దీ

- వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న భక్తులు, ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- అంతర్వాహిని సరస్వతి నదిలో భక్తుల పుణ్య స్నానాలు,పిండ ప్రధానాలు







**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు 11 రోజు ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో పుష్కర స్నానం చేసి,స్వామి వారిని దర్శించు కున్నారు.సరస్వతి పుష్కరాలకు 11 వ రోజు ఆదివారం రోజు సెలవు దినం కావడంతో ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు.దేశం లోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు.ట్రాఫిక్ జామ్ కాకుండా ఎలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ల ఆదేశాల మేరకు అధికారులు ట్రాఫిక్ జామ్ కాకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి భక్తులు రహదారుల వెంట నిరీక్షించారు. 8 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో పుష్కర భక్తులు చాల ఇబ్బందులు పడ్డారు. ప్రాణహిత,గోదావరి నదుల అంతర్వాహినిగా ఏర్పడ్డ సరస్వతి నది తీరాన భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. పవిత్ర స్నానాలు అనంతరం నది తీరాన ఇసుకతో శివ లింగాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని దర్శించుకుని, ఆది ముక్తేశ్వర స్వామి,శుభానందదేవి అమ్మ వారిని,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని, సరస్వతి మాత ను దర్శించుకున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టి పడుతున్న సరస్వతి పుష్కర ఘాట్ భక్తులతో కిక్కిరిసి పోయింది. భక్తుల రద్దీ ఎక్కువగా కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,పలు శాఖల అధికారులు భక్తులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా,ఇబ్బందులు లేకుండా పగడ్బంధీ ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం చివరిరోజు కాబట్టి ఇంకా అధిక సంఖ్యలో భక్తులు సరస్వతి పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తూ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. త్రివేణి సంగమంలో భక్తులు నది లోపలికి వెళ్లకుండా ఉండేందుకు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. గజ ఈత గాండ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పగడ్బంది చర్యలు చేపట్టారు. 11 వ రోజు బుధవారం రోజున తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్,మధ్యప్రదేశ్,ఒడిషా, కర్నాటక,తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుని పుష్కర పుణ్య స్నానాలు ఆచరించారు. పుష్కర ఘాట్ కు వెళ్ళే రహదారి పై వాహనాలు బారులు తీరాయి. భక్తులు కాలినడకన,ఉచిత బస్ లలో పుష్కర ఘాట్ కు చేరుకున్నారు. పార్కింగ్ లు అన్ని వాహనాలతో రద్దీగా ఏర్పడ్డాయి. వాహనదారులు పార్కింగ్ స్థలం దొరకక చాలా అవస్థలు ఎదుర్కొన్నారు. చివరి రోజు సోమవారం భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్న ఆలోచనతో అధికారులు ముందస్తు గా భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే లు స్వయంగా అన్ని ప్రదేశాలు పర్యవేక్షిస్తూ అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

## సమాజానికి సేవలందించాలంటే అత్యధిక సభ్యులుండాలి






**జనగామ నవభూమి ప్రతినిది** మే సమాజంలోని అవసరార్థులకు అధిక సంఖ్యలో సేవలు అందించాలంటే తదను గుణంగా సభ్యుల సంఖ్య ఉండాలని ప్రతి లయన్స్ క్లబ్ సభ్యులను పెంచడం అను వార్యంగా భావించాలని లయన్స్ ఇంటర్నే షనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం ఉదయం పట్టణంలోని విజయఫంక్షన్ హాల్లో జరిగిన 7అండ్ రీజియన్ల క్లబ్ సారథుల శిక్షణ శిబిరంలోఆయన పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. రీజియన్ చైర్మన్లు రామిని శ్రీనివాసులు చంద్రగిరి శ్రీనివాసు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈప్రాంతం లోని 18 లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు కార్య దర్శులు కోశాధికారులు ఉపాధ్యక్షులుఇతర నాయకులు పాల్గొన్న ఈశిబిరంలో జిల్లా గవర్నర్ ఎలక్ట్ మాట్లాడారు. మిషన్1.5 లక్ష్య సాధనలో భాగంగా ప్రతి లయన్స్ క్లబ్ నూతన సభ్యులను చేర్పించడంలో కొత్త క్లబ్బులను స్థాపించడంలో ఉత్సాహాన్ని చూపాలని కోరారు. జిల్లా క్యాబినెట్లో ఉన్న ప్రతి నాయకుడు తమ బంధుమిత్రులలో ఒకరిని లయన్ సభ్యునిగా చేర్పించాలని ఆయన సూచించారు. క్లబ్ సారథులు వారికి నేతృత్వం వహించిన జోన్ చైర్మన్లను, కార్య క్రమం నిర్వహించిన రీజియన్ చైర్మన్లను ఆయన అభినందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు శిక్షణశిబిరాన్నిప్రారంభించి మాట్లాడారు. లక్ష్యాల సాధనలో శిక్షణ శిబిరాలు నూతనోత్తేజం ఇస్తాయన్నారు. సంస్థ పటిష్టతకు క్షేత్రస్థాయిలో ఉన్న క్లబ్బు ప్రధానమని తొలుత జిల్లా లీడర్షిప్ కోఆర్డి నేటర్ లయన్ వి. శారద కార్యక్రమనిర్వహణ ప్రాశస్త్యంపై వివరించారు. అధ్యక్షులకుపూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి కార్యదర్శులకు పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు కోశాధికారుల విధులు బాధ్యతలపై గ్యాట్ విస్తరణ కోఆర్డినేటర్ లయన్ కురెముల యాదగిరి వివరిస్తూ శిక్షణ ఇచ్చారు. అలాగే వివిధ అంశాలపై ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ ఎస్. సుధాకర్ రెడ్డి, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ పుట్ట హరికిషన్ రెడ్డి,జిల్లాచీఫ్ అడ్వైజర్ పొట్లపల్లి శ్రీనివాసరావు పూర్వ జిల్లాగవర్నర్లు డాక్టర్ కే సుధాకర్ రెడ్డి,,తమ్మెర.లక్ష్మీనరసింహారావు జిల్లా చీఫ్ సెక్రటరీ చంద్రగిరి ప్రసాద్, జిల్లా క్యాబినెట్ కోశాధికారి చల్లా రఘునాథ్ రెడ్డీ, గ్యాట్ కోఆర్డినేటరులు జి.ఎంటి.వెంకట్ రెడ్డి, జి.ఎస్టి. రమణారెడ్డి, ఎల్ సి.ఐ.ఎఫ్. వనం గోపాల్రావు,కొలబరేట్ గాట్ లీడర్స్ .సుభాష్, ఉషమార్త, క్రిష్ణ జీవన్ బజాజ్, జి. ప్రమోద్ కుమార్లు ప్రసంగించారు. ఇంకా ఈకార్య క్రమంలోజోన్ చైర్మన్లు ఫజ్జూరి. లక్ష్మీనర్సయ్య బుక్క. బాలభర్ద్వజ్, బి. వెంకటేశ్వర్లు, కె. ఉప్పలయ్య, ఎస్. చంద్రశేఖర్, కిరణ్ కుమార్ గౌడ్, కే రాంగోపాల్ రెడ్డి, సహచర రీజియన్ చైర్మన్ లు ఎం. పద్మజా దేవి, డి . శివశంకర్ రీజియన్ కార్యదర్శులు నాగబండి రవీందర్, టి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం

**కోదాడ మే25 (నవభూమి ప్రతినిధి)** ఉన్నత స్థానంలో ఉన్న తన పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కొంతమంది నాపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. ఆదివారం పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి కనికరం లేని దశరథ కరుణించు అనే శీర్షికతో ఆదివారం ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్షద్వేషాలతో తల్లిదండ్రులతో ఈ ఆరోపణలు చేయించాడు అన్నారు. నేను దుబ్బ తండాలో ఎవరి భూములు అమ్ముకోలేదని తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పడును అందించానన్నారు. అందరూ తల్లిదండ్రుల మాదిరిగానే తన పిల్లలను చదివించడం మూలంగానే డాక్టర్లు అయ్యారని ఎవరికి అన్యాయం చేసి తాను ఉన్నత స్థాయికి ఎదగలేదన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన నేను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అని ఇప్పటికైనా తన తల్లిదండ్రులు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించి చూసుకుంటానన్నారు. సమాజంలో నన్ను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు సిద్ధమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బంధువులు, పలువురు నాయకులు ఉన్నారు.



## నేటి నుండి స్థానిక సిజేఐటిలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం

**తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిది మే 25** నేటి నుంచి స్థానిక సీజేఐటిలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ తాలిమ్ లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు మొత్తం 50 పని దినాల శిక్షణ లో భాగంగా నేటి సోమవారం నుండి ఉదయం8గంటలకు స్థానిక సీజేఐటి కాలేజ్లో శిక్షణ ప్రారంభమవుతుందని కలెక్టర్ కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఈశిక్షణకు ఒరిజినల్ డాక్యూమెంట్లతో తప్పని సరిగా హాజరుకావాలని, లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థమవుతుందన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం – నస్తురుపల్లి మధ్య ప్రధాన రహదారి పై రెండు కార్లు ఎదురుదురుగా డీ కొనడంతో ఘోర రోడ్ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షత గాత్రులను దగ్గర ఉండి,మరి జెసిబి సహాయంతో వెలికి తీసి దగ్గరుండి అంబులెన్స్ లో దగ్గర్లోని హాస్పిటల్ కు తరలించారు. అటు పోలీసులకు, ఇటు అంబులెన్స్ కు సమాచారం అందించి మానవత్వం చాటుకున్నారు. స్థానికులు, ప్రయాణికులు నాయకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజి ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్,యువజన కాంగ్రెస్ నాయకులు చిలువేరు మహేష్,ఆత్మకూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడబలిజ సేవా సంఘం 25వ వార్షి కోత్సవ వేడుకలు



**మంగపేట,మే 25(నవభూమి):**మంగపేట మండలం కత్తిగూడెం గ్రామం లో ఆదివారం వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు రాంప్రసాద్ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం 25 వ వార్షికోత్సవం సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ ఉ పాధ్యక్షుడు గారా ఆనంద్ ముఖ్య సల హాదారు గగ్గురి రమ ణయ్య తోటమల్లి కార్జున రావు ముఖ్య అతిధులుగా విచ్చేసికేక్ కట్ చేసి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి క కలాల రాంబాబు, మండల నాయకులు వల్లి శ్రీనివాసరావు, కనుగొన్న రాము,గౌ రారపు లవకుమార్, వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆది నారా యణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుష్కర భక్తులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం

**అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానం ఆచరించడానికి వస్తున్న భక్తుల కోసం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ల ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటారం ప్రకృతి వనం వద్ద పుష్కర భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాన్ని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం రోజు ఉదయం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నాయకులతో మాట్లాడుతూ పుష్కర స్నానానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, సమయానికి వారికి ఆహారం అందించి,ట్రాఫిక్ అంతరాయం దృష్ట త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్, కామిడి వెంకట్ రెడ్డి,తిరుపతి గౌడ్,కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ | సోమవారం | 26। మే 2025

## పుష్కరాలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు ఈ నెల 15 వ తేది న ప్రారంభమై 26 వ తేదీన ముగుస్తూ ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని ప్రజల కోసం ప్రత్యేక ఉచిత బస్ సౌకర్యం కల్పించారు.అలాగే వారికి ఉచిత ఆహారం,ఉచిత ప్రసాదం పులిహోర త్రాగునీరు అందిస్తున్నారు.శనివారం రోజు కాటారం మండలంలోని గుమ్మలపల్లి,ఆదివారం పేట,గారేపల్లి,మహదేవపూర్ మండలం లోని అంబట్ పల్లి గ్రామ పుష్కర యాత్రికుల కోసం ఉచిత బస్ సౌకర్యం కల్పించారు.ఆదివారం రోజున కాటారం మండలం లోని శంకరాంపల్లి గ్రామ ప్రజలకు పుష్కరాలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించారు.అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబు ల ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి దగ్గరుండి అన్నదాన కార్యక్రమం,పులిహోర ,లడ్డు ప్రసాదం,మజ్జిగ త్రాగునీరు అందిస్తున్నారు.ఉచిత బస్ సౌకర్యం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబు కు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## మృతుడి కుటుంబానికి రేషన్ డీలర్ల ఆర్థిక సహాయం

### మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు ఎలగల రాజన్న



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 25** భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ ఆదిమూలం ఘటోజ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారము రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నుండి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజన్న మండల రేషన్ డీలర్ల సభ్యులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి తొలగించాలని ఆయన అన్నారు. సాటి డీలర్ మరణించడంతో వారి కుటుంబాన్ని తమ వంతుగా ఆదుకోవడానికి జిల్లా సంక్షేమ సంఘం నుండి ఆర్థిక సాయం అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలగూడెం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఐక్యరాజు యాదయ్య జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంజీవరావు పోచంపల్లి మండల అధ్యక్షుడు పి.లక్ష్మీపతి, భువనగిరి మండల అధ్యక్షుడు గంగబోయిన మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ నరసింహా గౌడ్, సభ్యులు రేగొండ సురేష్, చెరుకు ఆనంద్ గౌడ్, రేగొండ రమేష్, రేపాక జగన్ గుప్త, కాసుల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీనునాయక్



**మిర్యాలగూడ నవభూమి, మే 25:-** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవినాయక్ నియమించారు.ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతంకు ముందుకు కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు. అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామన్నారు. అదే విధంగా బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలన్నారు. తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. గిరిజన గ్రామపంచాయతీలో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని అనేక అంశాలపై అధ్యయనం చేసి గిరిజన ఉద్యమానికి బలోపేతం కోసం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్నాయక్ ఆంబోతు వెంకన్ననాయక్ జవహర్నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

## చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి మురుగు, వర్షపు నీరు

**మిర్యాలగూడ నవభూమి, మే 25:-** మిర్యాలగూడ పట్టణంలో చిన్న వర్షం పడితే చాలు రోడ్లపైకి మురుగు కాలువలల్లోనీ మురికి నీటితో పాటు వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. శనివారం, ఆదివారం కురిసిన చిన్నపాటి వర్షానికి పట్టణంలోని ఫెర్టిలైజర్ బజార్, రాజీవ్ చౌక్, ఇస్లాంపుర, చర్చి రోడ్లపై కాల్వల్లోని మురుగు నీరంతా రోడ్డుపైకి చేరి ప్రజలకు ఇబ్బందులకు గురఉంటున్నారు. మురుగు కాల్వల్లో ప్రజలు చెత్తా చెదారం వేయడం వల్ల, అదేవిధంగా మురికి కాల్వల్లో మురుగు శుభ్ర పర్చకపోవడంతో చెత్తా చెదారం పేరుకు పోయి మురుగు అంతా రోడ్డుపైకి చేరడంతో వర్షాకాలంలో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం పూర్తి దృష్టి సారించాలని, కాల్వల్లో చెత్తా తొలగించే పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే దళితులకు న్యాయం జరుగుతుంది

- ◆ దుర్వినియోగం చేసుకుంటే కనుమరుగై పోతారు
- ◆ కష్టపడి పనితో పదిమందికి సహాయ పడాలి







**జనగామ నవభూమి ప్రతినిది మే 25** అంటరానితనానికి, అణచివేతకు గురైన దళిత బిడ్డలను రాజకీయంగా, ఆర్థికంగా, సామజికంగా సమూచిత స్థానం కల్పించింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా, సామజికంగా దళితులకు న్యాయంచేసింది కాంగ్రెస్పార్టని దళితులఆత్మగౌరవాన్ని నిలబెట్టిందిఇందిరా గాంధీ అనిఅన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దళితులు కాంగ్రెస్పార్టీ వెంటనే నడిచారని ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ జెండాపట్టుకుని తిరిగేధైర్యం ఒక్కదళితులకే ఉందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే సమాజంలో నిలబడ గలుగుతున్నామన్నారు.ఆమహానుబావులు లేకపోతే రాజ్యాంగం లేకున్నా ఏమైపోయే వాళ్ళమో తలచుకుంటేనే భయంగాఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రాజకీయాలలో అందరికీఅవకాశాలు ఒకేసారిరావని,వచ్చిన అవకాశలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడితేనే గుర్తుపెట్టుకుంటారని,అవకాశాలను దుర్విని యోగం చేసుకుంటే కనుమరుగైపోతారని హెచ్చరించారు. మన వాళ్లకు అవకాశం వస్తే మనమే సపోర్ట్ చేయడంలేదని మనవాళ్ళు ఎదుగుతున్నార%శీ%టే మనమే వారిని కాళ్ళు పట్టి లాగుతున్నామన్నారు అలా కాకుండా అందరిని కలుపుకొని పోతూ ఒకరికొకరు సపోర్ట్ చేసుకోవాలని రాజకీయంగా దళితులకు అవకాశం వచ్చినా పని చేసే అవకాశం మాత్రం ఇవ్వరన్నారు. వరంగల్ జిల్లారాజకీయాలలో పెత్తందార్లదని, భూస్వాములదే పెత్తనం ఉండేదని అయినా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని చిన్నతప్పు కూడా చేయకుండా ఎవరి దగ్గర తలవంచకుండా 30ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.చాలా మందిపై అవినీతి అక్రమాల ఆరోపణలు వస్తుంటాయని కానీ ఈనాటికీ కడియం శ్రీహరిపై అవినీతి ఆరోపణలు చేసే దమ్ము ధైర్యం ఎవరికీ లేదనివెల్లడించారు.ఇటీవల కొంత మంది తనపై కొన్నఆరోపణలు చేశారని దేవునూరు గుట్టలలో 2వేల ఎకరాలు కబ్జాచేశానని, బిఆర్ఎస్ పార్టీలో బీఫామ్ తీసుకొని డబ్బులు తీసుకున్నానని నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు కాదు కదా 8పైసలు కూడా తేలేదని ఆరోపణలు చేశారన్నారు. వాళ్ళు చేసిన ఆరోపణలు నిరూపిస్తే పదవికి రాజీనామా చేసి వారి ఇళ్లలో గులాంగిరి చేస్తానని సవాల్ విసిరితే దానికి ఇప్పటి వరకు ఉలుకు పలుకు లేదని ఏద్దేవా చేశారు. ఇలాంటి సవాల్ విసిరే దమ్ము ఎవరికైనా ఉంటుందా మనజాతీ ఎదగడం ఇష్టంలేని వారు కుల అహంకారంతో మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఎవరికేమికావాలన్నాఇచ్చుకోపుచ్చుకో అనేరీతిలో వ్యవహరించాడని దుయ్యా బట్టారు.పదవులు పనులు పథకాలు కూడా అమ్ముకున్నాడని ఆరోపించారు.ఆఖరికి దళితబంధు పథకానికి మన దళితులవద్దనే పైసలుతీసుకొని మోసంచేసాడని ఆరో పించారు.చివరికి తాను ఏపార్టీలోకివెళ్లాలని చూసినా కూడా అక్కడకు రానివ్వలేని నీచ స్థితికి దిగజారాడన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ కడియం.శ్రీహరిని తిట్టడానికి ఒక కూలోడు కావాలనే ఉద్దేశ్యంతో కూలీ పని చేయడానికి ఒక దద్దమ్మ నాయకుడిని బిఆర్ఎస్లోకి తీసుకున్నారే తప్పా టికెట్ ఇవ్వడానికో, పదవులు ఇవ్వడానికో కాదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలోజనాభా ప్రాతిపదికనసమానఅవకాశలులభించాలని షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసి చట్టభద్దత కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.స్టేషన్ఘనపూర్ నియోజకవర్గానికి 3వేల500 ఇందిరమ్మఇల్లు మంజూరయితే 1500ఇల్లు దళితులకే కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో లింగాల ఘనపూర్ మండలానికి 640యూనిట్లు మంజూరు అయ్యాయని వాటిని సైతం పార్టీ కోసం కష్ట పని చేసే వారికీ మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.కష్టపడి పని చేస్తూ పది మందికి సహాయపడేవారికే అవకాశాలు వస్తాయని సూచించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు ఏఒక్క దళిత బిడ్డకు అన్యాయం జరినివ్వనని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సభా అధ్యక్షులు గుగ్గిళ్ల నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగ.రమేష్,మాజీజడ్పిటిసిగుడివంశీధర్ రెడ్డి,సీనియర్నాయకులు మల్లారెడ్డి,మండల మాజీప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీసభ్యులు,నాయకులుకార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

### సూర్యాపేటలో ప్రైవేటు వైద్యరంగంలో జరుగుతున్న అక్రమాలు,

# అనుమతులపై సమగ్ర విచారణ చేపట్టాలి


- ◆ ఇటీవల వరుసగా జరుగుతున్న పరిణామాలపై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి సారించాలి
- ◆ నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్



**సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి :-** గత కొంతకాలంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆస్పత్రులలో జరుగుతున్న వరుస మరణాలు, అక్రమలు, అనుమతులపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని అనేక ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లు ఎలాంటి అనుమతి లేకుండా సంవత్సరాల కొద్ది నడుస్తున్న వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ వైద్యులు ఎలాంటి అర్హతలు లేకుండా ఆపరేషన్లు చేయడం మూలంగా అనేకమంది ప్రజలు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని రేడియాలజిస్టులతో స్కానింగ్ సెంటర్లు నిర్వహించడం, నకిలీ డాక్టర్లతో ఆపరేషన్లు చేయడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న అధికారులు కాసులకు ఆశపడి పట్టించుకోలేదన్నారు. డబ్బుల సంపాదన ధ్యేయంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లు, మెడికల్ షాపులు వెలుస్తున్నాయని అన్నారు. అర్హత లేని డాక్టర్లపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రష్యా, చైనా దేశాలలో వైద్య విద్యను అభ్యసించి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అర్హత, రిజిస్ట్రేషన్ లేకుండా ఎలా ప్రైవేటు ఆసుపత్రులను ఏర్పాటు చేసి నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. అన్ క్వాలిఫైడ్ డాక్టర్ల విషయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరింత జాగ్రత్తగా వ్యవహరించి ఉండాల్సింది అన్నారు. ఎన్ని సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో అర్హత లేని డాక్టర్లు, రేడియాలజిస్టులు ప్రజల నుండి అర్హత లేకుండా చికిత్స చేసి దోపుడు చేసిన సొమ్మును ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేటికీ స్పందించలేదన్నారు. తక్షణమే జిల్లా మంత్రి జోక్యం చేసుకొని జిల్లా వైద్యరంగంలో జరుగుతున్న ప్రజల మరణాలు, ఆస్పత్రుల అక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ పనుల్లో ముందడుగు

**భువనగిరి నవభూమి,** జిల్లా వాసుల ఎంఎంటీఎస్ కల సాక్షాత్కారం కాబోతుంది. మొదటగా ఘట్కేసర్ నుంచి భువనగిరి వరకు ఆ తర్వాత యాదాద్రి (రా యిగిరి) స్టేషన్ వరకు పొడిగించిన ఎంఎంటీఎ స్ పనుల్లో భారీ ముందడుగు పడింది. దీంతో యాదాద్రి స్టేషన్ పునరభివృద్ధి పనులు కూడా వేగవంతమయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఘట్కేసర్ నుం చి భువనగిరి వరకు రూ.330కోట్లతో రైల్వే శాఖ ఎంఎంటీఎసను ప్రతిపాదించింది. ఈ మొత్తం లో రూ.220కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, మిగతా రూ.110కోట్లు కేంద్ర ప్రభుత్వం వాటాగా పనులు చేపట్టాల్సి ఉండే ది. కానీ తనవంతు వాటా నిధులను నాటి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంలో విముఖత చూపడంతో కేంద్రమే ఎంఎంటీఎస్ పనులను చేపడుతుందని, 2023 లో నాటి, నేటి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈక్రమంలో రాష్ట్రంలోని మూడు అమృత్ రైల్వేస్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ఈ నెల 22న ప్రారంభించిన నేపథ్యంలో పెరిగిన అంచనా వ్యయంతో రూ.464 కోట్లతో కేంద్రమే ఎంఎంటీఎసలను చేపడుతున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మరోమారు స్పష్టం చేయగా, మూడో లైన్ లైవ్ లొకేషన్ సర్వేకోసం రైల్వే శాఖ రూ.30కోట్లు విడుదల చేయడంతో పనులపై స్పష్టత వచ్చినట్లయింది.ఊపందుకోనున్న యాదాద్రి అమృత్ స్టేషన్ అభివృద్ధి పనులు ఎంఎంటీఎస్ పనులపై స్పష్టత రావడంతో యాదాద్రి స్టేషన్ అమృత్ పనులు ఊపందుకోనున్నాయి. అత్యున్నత ప్రమాణాలు, సదుపాయాలతో విమానాశ్రయాలను తలపించేలా రైల్వే స్టేషన్లను తీర్చిదిద్దే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ స్కీం(ఏబీఎసఎస)కు ఎంపికైన యాదాద్రి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.24.45కోట్ల విలువైన పనులను 2023, ఆగస్టు 6న ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కానీ ఎంఎంటీఎస్ పనుల్లో కొరవడిన స్పష్టతతోపాటు మరికొన్ని సాంకేతిక కారణాలతో అమృత్ పనుల్లో జాప్యం ఆవహించింది. వాస్తవానికి పనులు ప్రారంభమైన ఏడాదికే అభివృద్ధి చేసిన అమృత్ యాదాద్రి స్టేషన్ ప్రారంభోత్సవం జరగాల్సి ఉంది. కానీ పై రెండు కారణాలతో స్టేషన్ పనులు సుమారు ఏడాది ఆలస్యంగా సాగుతున్నాయి. ఈ మేరకు ఎంఎంటీఎస్ పనులకు కేంద్రం పచ్చజెండా ఊపడంతో అమృత్ పనులు కూడా వేగవంతమవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.ఎంఎంటీఎసతో హైదరాబాద్-భువనగిరి మధ్య ప్రయాణ కష్టాలు తీరుతాయి. అలాగే ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక క్షేత్రం యాదగిరిగుట్టకు హైదరాబాద్ నలుమూలలనుంచి ప్రయాణం సుగుమం కానుంది. అంతేకాక జిల్లాలోని బీబీనగర్‌కు నేరుగా భువనగిరి వరకు ఎంఎంటీఎసలో వచ్చి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు, పొరుగునే ఉన్న జనగామలోని గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి భువనగిరి వరకు గంటలోపు, బస్సు చార్జీలతో పోలిస్తే సగంలోపు చార్జీలతోనే ఎంఎంటీఎస్ ద్వారా చేరుకోవచ్చు. ఫలితంగా ఎంఎంటీఎస్ హాల్టులు ఉండే జిల్లాలోని రైల్వే స్టేషన్ల పరిసరాలతోపాటు జిల్లా కేంద్రం భువనగిరి అభివృద్ధికి మరింత దోహదపడనుంది. అయితే ఎంఎంటీఎస్ కోసం నిర్మించాల్సిన మూడో లైన్‌కు భూసేకరణే అత్యంత కీలకమవుతుందని పలువురు అంటున్నారు. అయితే ఈమార్గంలోని డబ్లింగ్ పట్టాల వెంట మూడో లైన్ నిర్మాణానికి సరిపడా రైల్వే స్థలం ఉందని, భూ సేకరణ అవసరం ఉండదని మరికొందరు అంటున్నారు. ఏదేమైనా సర్వే పూర్తయ్యాకే పనులపై స్పష్టత రానుంది.



## చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది

### జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్



**సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి :-** చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్-11,17 విభాగాలలో బాలబాలికలకు చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల విజేతలకు షీల్డ్ లు, మెమెంటోలు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నేడు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అండర్ -17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి శ్యాముల్, నాలుగో బహుమతి లక్ష్మీనరసింహ, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఇందిర, ద్వితీయ బహుమతి అనంత లక్ష్మి, తృతీయ బహుమతి రమ్య గెలుపొందారు. అండర్-11 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి దక్షిత్, ద్వితీయ బహుమతి జతిన్ రెడ్డి, తృతీయ బహుమతి దేవాన్ష్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సింధు సునన్య, ద్వితీయ బహుమతి ఆరాధ్య గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీసాయి కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి,కోశాధికారి వెంకట మురళి, బాణాల వెంకటేశ్వర్లు, మాద రమేష్, ఎస్.మురళీ,బిక్షం, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురువులను సత్కరించిన పూర్వ విద్యార్థులు




**మిర్యాలగూడ దామరచర్ల నవభూమి, మే 25:-** దామరచర్ల మండలంలోని వాడపల్లి జడ్పీ హైస్కూల్లో ఆదివారం ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. 2017-2018 సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు 7 సంవత్సరాల తర్వాత వారికి బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు గుడిపాట కోటయ్య, రాధిక మాట్లాడుతూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులు సన్మార్గంలో నడిచినప్పుడే గురువులకు గర్వకారణమన్నారు. విద్యార్థుల ద్వారానే గురువులకు గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ఆడెపు శాంతకుమారి, సరోజ, కర్నాటి రాంరెడ్డి, భైరం శేఖర్, రజబలి, నాగలక్ష్మి, పూర్వ విద్యార్థులు దుర్గా రావు, త్రివేణి, మధుమతి, శ్రీనివాస్, దినేష్, నితిన్, నాగసైదులు, నరేష్, స్వప్న, పావని, సమీనా, బడేసాబ్, సాజీదా, కిరణ్, అంజలి, శ్రావణ్, రామలింగం, నవీన్,వేణు, ఉమ, శివ నాగ లక్ష్మి నరేష్, శివరామకృష్ణ, హరికృష్ణ, పాల్గొన్నారు.



# టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అనుమతులు

**నాగర్‌కర్నూల్, నవభూమి,:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీ-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు, వివిధ శాఖల వద్ద ఉన్న దరఖాస్తులకు అనుమతులను పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీ-ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరి అభ్యర్థులకు 48 యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ని రంతర ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఐటీఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను డీఈఈటీలో నమోదయ్యే లా చూడాలన్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## టిడిపి మహానాడుని విజయవంతం చేయాలి

### టిటిడిపి నాయకులు పోగుల



**మిర్యాలగూడ నవభూమి, మే 25:-** వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి జన్మదినోత్సవం, ప్రతినిధుల మహాసభ ఈ నెల 27, 28, 29న కడపలో నిర్వహిస్తున్న మహానాడును టిడిపి కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు సైదులు గౌడ్ కోరారు. బడుగు బలహీన వర్గాల కోసం, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయమనే నినాదంతో తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగు ప్రజల కోసం పుట్టుకొచ్చినది టిడిపి రాష్ట్రంలో పేదల కడుపు నింపేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు రాజకీయ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం అట్టహాసంగా కడప జిల్లాలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆ మహనీయుని స్పందించుకుంటూ మళ్లీ మహానుభావుడి సుపరిపాలన సాధించుకోవడానికి కదం తొక్కాలని పిలుపునిచ్చారు.

## బాలుడి అదృశ్యం



**మిర్యాలగూడ నవభూమి, మే 25:-** మిర్యాలగూడ మండలం బి.అన్నారం గ్రామానికి చెందిన 15 సంవత్సరాల బాలుడు వట్టెపు జగదీష్ అదృశ్యమైనట్లు తల్లి బంగారమ్మ మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 23న బంధువుల పెళ్ళికి మిర్యాలగూడ వచ్చిన బాలుడు పెళ్లి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత సాయంత్రం 5 గంటల నుండి కనపడకుండా అదృశ్యమైనట్టు తెలిపారు. బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బడిబాటను జూన్ 9కి వాయిదా వేయాలి

### టిఎస్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్

**మిర్యాలగూడ నవభూమి, మే 25:-** వచ్చే విద్యాసంవత్సరం కోసం జూన్ 6 వ తేదీ నుంచి నిర్వహించనున్న బడిబాట జూన్ 7న బక్రీద్ పండుగ దృష్టిలో ఉంచుకొని జూన్ 9కి వాయిదా వేయాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఎ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.రోహిత్నాయక్, అసోసియేట్ అధ్యక్షులు ఆర్.మంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను ఏకపక్షంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం, దురదృష్టకర విషయమన్నారు. అధికారుల తప్పుడు వైఖరిపై సీఎం జోక్యం చేసుకొని కార్యక్రమాన్ని వాయిదా వేయుటకు ఆదేశాలు జారీ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెనపై ట్రాఫిక్ జామ్

**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ముగింపు దశకు వస్తూ ఉండడంతో పుష్కర భక్తుల రద్దీ కాళేశ్వరం లో విపరీతంగా పెరిగింది.ఆదివారం రోజున మధ్యాహ్నం చెన్నూరు,మంచిర్యాల,శిరువంచ, మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సంఖ్య అధికం కావడంతో కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన పై కొన్ని గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది.వాహనాలకు పార్కింగ్ స్థలాలు సరిపోక,దొరకక పుష్కర భక్తులు,చాల మంది వాహనదారులు ఇబ్బంధిపడ్డారు.అధికారులు ఎంతగా శ్రమించిన భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో కొంతవరకు భక్తులకు కష్టాలు తప్పలేదు.గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం తో భక్తులు,వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.





### తెలంగాణ అమరవీరుల

# స్మారక స్తూపాన్ని పునర్మించాలి

- మరొకచోట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- లేకుంటే స్వయంగా మేమే తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని నిర్మిస్తాం
- అమరవీరుల స్మారక పిల్లర్ వద్ద ఉద్యమకారుల హెచ్చరిక



**పాలకుర్తి నవభూమి మే 25** అమరవీరుల స్మారకార్థం కోసం నిర్మించిన పిల్లర్ వద్ద, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని పున నిర్మాణం చేయాలని, అందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ చూపాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్మారకార్థం రాజీవ్ చౌరస్తాలో నిర్మించిన పిల్లర్ వద్ద తెలంగాణ ఉద్యమకారులు తమ నిరసనను వ్యక్తం చేశారు. కొద్ది మంది కావాలని విచ్ఛిన్నకర శక్తులు తెలంగాణ అమరవీరుల స్మారక పిల్లర్ ను ఆక్రమించి మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇది దుర్మార్గపు చర్య అని తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగం మరువలేని అని ఆయన విగ్రహం మరొకచోట పెట్టి, చౌరస్తాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆయనను గౌరవించుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే కొద్ది మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం. ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక పిల్లర్ ను ఆక్రమించడం సరికాదని హితవు పలికారు. పాలకుర్తి ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని,అలాంటి ఈ ప్రాంతానికి చెడ్డ పేరు తీసుకురావద్దని సూచించారు. తెలంగాణ కోసం 1500 మంది ప్రాణాలర్పించిన అమరవీరుల కోసం నిర్మించిన స్మారక పిల్లర్ ఆక్రమణ గురైనప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే స్పందించి దానిని స్వాధీనం చేసుకొని స్థూపాన్ని పునర్నిర్మానం చేయాలని, ప్రారంభించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారులు స్పందించకపోతే ఉద్యమకారులుగా తాము స్పందిస్తామని తాము స్మారక స్థూపాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోధుమల కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుడు బద్రి, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు, జనగామ జిల్లా కన్వీనర్ పోలాస సోమయ్య, జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల పలు మండలాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

### ఘోర రోడ్డు ప్రమాదం -

# ఒకరు మృతి,ఇద్దరి పరిస్థితి విషమం

**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం - నస్తూరుపల్లి మధ్య కాటారం పల్లె ప్రకృతి వనం సమీపాన జాతీయ రహదారి పై ఆదివారం రోజు మధ్యాహ్నం ఘోర రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వస్తున్న ఏపి 36 ఏటి 8456 నెంబర్ గల తవేరా కార్, కాళేశ్వరం నుండి పుష్కరాలకు వెళ్లి వస్తున్న సూర్యాపేట (నేరేడుచేర్ల)కు చెందిన కీయో కార్ లు ఎదురు ఎదురుగా డీ కొనడంతో తవేరా వాహనం లో ప్రయాణిస్తున్న భక్తులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు,కాటారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి కి తరలించారు.డ్రైవర్ వాహనంలో చిక్కు కోగా జిసిబి సహాయంతో అతన్ని బయటకు తీసి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక్కరూ మృతి చెందగా,ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు.ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా కాటారం పోలీసులు జిసిపి సహాయంతో రెండు కార్ లను రోడ్ పై నుండి ప్రక్కకు జరిపించారు.కియో కార్ లో ప్రయాణిస్తున్న భక్తులకు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు.కార్ లోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కార్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు బ్రతికి బయటపడ్డారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం పోలీసులు తెలిపారు.





## సోమవారం లైసెన్స్‌డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమం

### ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి

**మహబూబాబాద్ నవభూమి :-** సోమవారం జిల్లాలోని లైసెన్స్ డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కాగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) గుర్తింపు పొందిన సర్వేయర్లు నుండి మొదటి విడతగా (203) మందికి ఈ నెల 26 నుండి జూలై 26, వరకు (50) రోజులు ఉదయం,9 నుండి సాయంత్రం 5 వరకు తరగతులు, మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఎంపికైన సర్వేయార్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## శ్రీశైలం డ్యాంలోకి స్వల్పంగా వరద

**దోమలపెంట, నవభూమి,** కృష్ణానది ఎగువ పరివాహక ప్రాంతం నుంచి వారం రోజులుగా స్వల్పంగా వరద వస్తోంది. సుంకేసుల నుంచి 6,560 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంలోకి చేరుతుండటంతో శనివారం శ్రీశైలం డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 818.00 అడుగులకు చేరిం ది. 215.8070 టీఎంసీల గాను, 39.3750 టీ ఎంసీల నీటి నిల్వలు ఉన్నట్టు డ్యాం గేజింగ్ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో 5,824 క్యూ సెక్కుల నీటిని ఉపయోగించి 2.890 మిలియ న్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. కాగా కృష్ణానదికి అనుసంధానంగా ఉన్న కాలువకు ఎంజీకేఎల్ఐ కాల్వ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని తెలంగాణ వైపు మళ్లిస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. కృష్ణా నదికి ఎగువ పరివాహక ప్రాతంలో ఈ ఏడాది వర్షాలు కురుస్తుండటంతో గతేడాది కంటే ముందు గానే ప్రాజెక్టుల్లోకి వరద చేరే అవకాశం ఉన్న ట్లు డ్యాం అధికారులు తెలిపారు.



## ఇళ్ల లబ్ధిదారుల జాబితా త్వరగా ఇవ్వాలి

**గద్వాల నవభూమి,** : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి పరిశీలించిన జాబితాను వెంటనే సమర్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ చెప్పారు. శనివారం ఐడీవోసీ కాన్ఫరెన్స్‌హాలులో ఇంది రమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసం పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలు, మునిసిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని సూచించారు. పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియ ను వేగవంతంగా పూర్తిచేసి, సంబంధిత ఏఈ లు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. ఏఈలు గ్రామ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారుల నిర్మాణ పనులను ప్రారంభించుకునే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం చేయకుండా వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్య త క్రమంలో ఎంపిక జరగాలన్నారు. లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని, అలాగే సెక్టార్ వారీగా నాన్ లిం కేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చే యాలని ఎంపీడీవోలకు సూచించారు. సోమవా రంలోపు లబ్ధిదారులు బ్యాంకు వివరాల నిర్ధారణను పూర్తిచేసి తుదిజాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు. అధికారులు,బ్యాం కర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాల ని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్‌బాబు, ఎల్డీఎం శ్రీనివాసరావు, హౌ సింగ్ పీడీ శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.



## పుష్కరాల్లో కుటుంబ సభ్యులతో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ





**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ కుటుంబ సభ్యులతో పాల్గొని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు,దేవాలయ అధికారులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ పూజారులు ఆశీర్వచనం అందించారు.

## మీ సేవకు సలాం సార్

### ఒకవైపు అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తూ
### రైతుల ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రేమ్‌కుమార్
### కంటికి కునుకు లేకుండా రాత్రి పగలు సెంటర్లను పర్యవేక్షిస్తున్న ఆఫీసర్





**మహబూబాబాద్ నవభూమి:-** మహబూబాద్ జిల్లా నూతనంగా వచ్చిన డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్ ఈ మధ్య కాలంలోనే జిల్లాకు వచ్చారు ఆయన వచ్చి రావడంతోనే అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించేలా అక్రమ వ్యాపారలను కట్టుదిట్టంగా అరికట్టేందుకు చర్యలు తీసుకున్నారు ఈ మధ్యకాలంలోనే ఐకెపి సెంటర్లు ధాన్యం సేకరణ సెంటర్లో ఎస్సీ కాస్తూ పగలు రాత్రి తేడా లేకుండా రైతులకు సేవలు అందిస్తున్నారు రైతుల ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ సెంటర్లలో ఇన్చార్జిలకు రైస్ మిల్లర్లకు సూచనలు ఇస్తూ వారికి రైతులకు ధైర్యము నింపుతూ ప్రభుత్వం చేపట్టిన సన్న వడ్ల సేకరణ మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం సెంటర్లలో రాత్రి బస్తాల మీద పట్టాలు పరుస్తూ పలువురు ఆఫీసర్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు . ధాన్యం సెంటర్ నుంచి మిల్లుకు చేరేవేసే సమయంలో లారీలు సాకాలంలో ఏర్పాటు చేస్తూ సాఫీగా రవాణా జరిగేలాగా చూస్తున్నారు రైతులకు గాని మిల్లర్లకు కానీ ఎటువంటి ఇబ్బంది కాకుండా తగు జాగ్రత్తలు చేస్తూ ఎన్నడు చేయని విధంగా ఈసారి మంచి తరుణంలో అన్ని సకాలంలో ఏర్పాటు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవుడే ప్రేమ్ కుమార్ లాగా వచ్చాడని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ కాలనీలో.. తాగునీటి కష్టాలు

**మహాముత్తారం మే25 నవభూమి:** మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్కూల్ పక్కన ఎస్సీ కాలనీకి నెల రోజుల నుండి ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినిపించుకోవడం లేదన్నారు. డిప్యూటీ తాసిల్దారు కూడా విషయాన్ని తెలియపరచిన ప్రయోజనం లేకపోయిందన్నారు. వేసవికాలం తమ కాలనీలో తాగునీటి కష్టాలు తీర్చాలని కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

